


మల్లాది వెంకట కృష్ణమూర్తి

రైల్వేప్లాట్‌ఫారం చాలా రద్దీగా వుంది. మద్రాస్ వెళ్ళేరైలు ఇంకో అయిదు నిముషాల్లో రావాలి. ప్లాట్‌ఫారం మీద అంతా సామాను సర్దుకుని సిద్ధంగా వున్నారు.

హిగిన్‌బాథమ్స్‌లో పుస్తకాలు అమ్మే అతను, కళ్యాణరావ్, చాలా సేపటి నుంచి ప్లాట్‌ఫారంలో ఓ పక్కగా నిలబడి వున్న ఓ ఇరవై ఏళ్ళ కుర్రాడి వంక చూస్తున్నాడు.

ఆ కుర్రాడు మామూలుగా లేడు. అందవిహీనంగా. ముఖం నిండా చి లా ర త అలుమునకు నిండి. కొద్దిగా చిరగ్గా చిరాకు వున్నాడు. అతని దగ్గర సామాను కూడా ఏమీ లేదు. అతను కూడా మద్రాస్ వెళ్ళే రైలు కోసం ఎదురు చూస్తున్నట్లుగా వున్నాడు.

కళ్యాణరావుకి ఆ కుర్రాడు తెలుసు. ముఖపరిచయం వుంది, పేరు మొదలైనవి తెలియకపోయినా సరిగ్గా.

కళ్యాణరావ్ హిగిన్‌బాథమ్స్ బండిని ఆ కుర్రాడివైపు తీసుకు వెళ్ళాడు. అతని పక్కనే ఆగి పలకరింపుగా నవ్వాడు అతని వంక చూసి.

ఆ కుర్రాడు కళ్యాణరావుని చూసీ చూడ నట్టుగా తల తిప్పుకున్నాడు.

'మద్రాసు వెళ్తున్నారా?'

తనే స్వయంగా పలకరించాడు కళ్యాణరావు.

'అవును.'

మాట్లాడకుండా వుండటం మర్యాద కాదు అని సమాధానం చెప్పాడు ఆ కుర్రాడు, మాట్లాడే ఇష్టం లేకపోయినా.

'మద్రాసా?'

'అవును.'

'మీరు ఆంజనేయస్వామిగుడి వీధిలో కదా వుండేది?'

'అవును.'

కొద్దిగా విసుగు ప్రదర్శించాడు అతను.

'బాదం చెట్టు ఇల్లు.'

'అవును.'

'నేను మీ వీధిలోనే అద్దెకి వుంటాను.'

ఆ కుర్రాడు మాట్లాడలేదు.

'నన్ను చూసే వుంటారు మీరు. నేను మిమ్మల్ని చాలాసార్లు చూశాను, వంటితో రోజూ వుదయం కూరల మార్కెట్ కి

వెళ్తాడు.'

ఆ కుర్రాడు హిగ్గిన్‌బాథమ్స్ బండిలో వున్న పుస్తకాల వంక చూస్తూండి పోయాడు మాట్లాడకుండా.

'మీ పేరు?'

'కిరీటి'

'నా పేరు కళ్యాణరావ్'

పరిచయం చేసుకున్నాడు కళ్యాణరావు. చివరో వచ్చారు పుస్తకం కొనుక్కోడానికి. ఆ కస్టమర్‌కి పుస్తకం అమ్మి అడిగాడు కళ్యాణరావ్.

'మళ్లీ ఎప్పుడు తిరిగి వస్తారు మీరు?'

సమాధానం కోసం ఆలోచించాడు కిరీటి. అతనికి తెలియలేదు ఆ ప్రశ్నకి సమాధానం. మౌనంగా వుండిపోయాడు.

'ఎప్పుడు వస్తారు తిరిగి?'

మళ్ళీ అడిగాడు కళ్యాణరావు, మొదటి సారి అడిగితే వినబడనట్టుగా.

'ఏమో?'

'మీరు బి. ఎస్. సి. పాస్ అయ్యారను కుంటాను?'

'అవును.'

'మీ రిజల్ట్స్ వచ్చిన రోజే నేను మీ వీధిలోకి అద్దెకి వచ్చాను. అందువల్ల తెలిసింది.'

కిరీటి దూరంగా వున్న ఐస్‌క్రీం స్టాల్ వంక చూస్తూండి పోయాడు.

'ఇంటర్వ్యూకా?'

'కాదు'

కళ్యాణరావ్ వంక చూడనయినా చూడకుండా చెప్పాడు కిరీటి సమాధానం.

'బేంక్‌కి అప్లికేషన్ పెట్టారు కదా మీరు? ఇంటర్వ్యూకి ఎప్పుడు పిలుస్తారో తెలుసా? మా ఇంటివాళ్ల అబ్బాయి చెప్పాడు, మీరిద్దరూ కలిసి అప్లై చేసారని. రోజూ రాత్రి కబుర్లు చెప్పుకుంటాం మేమిద్దరం పడుక్కోబోయే ముందు.'

'అలాగా'

ఇంక మాట్లాడకుండా, ముభావంగా వుండటం తనకే చిన్నతనంగా అనిపించి అన్నాడు కిరీటి.

'అవును, అప్పుడప్పుడు మీ గురించి చెప్తూంటాడు.'

తన పేరు, వివరాలు తెలిసి కూడా నాతో మాట కలపాలని తానే పేరు మొదలయినవి అడిగాడని గ్రహించాడు కిరీటి.

'మద్రాసులో ఎక్కడ వుంటారు?' అడిగాడు కళ్యాణరావ్.

'ఏమో?'

'అదేం?'

కిరీటి ఆలోచించాడు కొన్ని క్షణాలు. నాన్నమీద కోపం విపరీతంగా ముంచుకు వచ్చింది, తనని అన్ని మాటలు అన్నందుకు.

కళ్యాణరావ్‌తో తనిప్పుడు చెప్పేదంతా తను కనబడటం లేదని తెలిసాక నాన్న ఖంగారుపడితే, కళ్యాణరావు జరిగిందంతా చెప్తాడు నాన్నకి.

'మా నాన్న తప్పు అంతా' అన్నాడు.

'ఏమిటి?'

'గడ్డం వచ్చాక కొడుకుని కొడుకులా కాక, స్నేహితుడిలా చూసుకోవాలని తెలియదు మానాన్నకి.'

కళ్యాణరావ్ అన్నాడు కొన్ని క్షణాలు కిరీటి మొహంలోకి పరిశీలనగా చూసి.

'కోపంగా వున్నారు మీరు'

కిరీటి మాట్లాడ లేదు.

'ఇంట్లో మీ నాన్నతో పోట్లాడి వెళ్లి పోతున్నారా?'

'పోట్లాట ఏముంది? స్వతంత్రంగా బ్రతకటానికి వెళ్తున్నాను. ఆయన భోజనం పెట్టకపోతే బ్రతకలేననుకున్నారు కామోను. రిక్షా లాగయినా బ్రతకగలను'

'ఇంట్లో మీ నాన్నగారికి చెప్పే వచ్చారా?' అడిగాడు కళ్యాణరావ్ కొద్దిగా అనుమానంతో.

'ఆయనే వెళ్లి పొమ్మన్నారు.'

'కొడుకుని ఏ తండ్రీ వెళ్లి పొమ్మనటం నాకు తెలిసినంతలో జరగలేదు ఇప్పటి దాకా.'

కిరీటి మౌనంగా వుండిపోయాడు.

'దేనికి పోట్లాట వచ్చింది?' అడిగాడు కళ్యాణరావ్ కిరీటిని.

'మురళీకి చాదస్తం ఎక్కువ. చెబితే వినరు. అర్థం చేసుకోడానికి ప్రయత్నించరు ఏ మాత్రం. వాళ్లు ఏం చెబితే అది వేదం. అక్షరాల పాటించాలి. లేకపోతే తిట్లు, శాపనార్థాలు. ప్రతి చిన్న విషయంలో అంతే.'

'అసలు దేనికి పోట్లాట వచ్చింది మీ మధ్య?' అడిగాడు కళ్యాణరావ్.

'చాలా చిన్న కారణమే.'

చివరో వచ్చి ఇండియన్ ఎక్స్‌ప్రెస్ కొనుక్కొని వెళ్లారు.

'చెప్పండి' అడిగాడు కళ్యాణరావ్.

'నా సైకిల్ ఓ స్నేహితుడికి అర్జెంట్‌గా అవసరం వచ్చిందని అడిగితే ఇచ్చాను. మా నాన్నకి సైకిల్ కావాల్సి వచ్చింది. నన్నడిగితే చెప్పాను ఓ స్నేహితుడు తీసుకున్నాడని. వూరుకోవచ్చుగా. ఒకటే సాధింపు. అలాగొడవద్దని చెప్పాను. వినలేదు. గట్టిగా అరిచాను నేను కూడా. 'వూరికే ఇంట్లో కూర్చుని తినే బదులు ఎక్కడయినా ట్యూషన్స్ చెప్పరాదా' అన్నారు.'

'తర్వాత?'

'అంత తిండి పెట్టడం కష్టంగా వుంటే పొమ్మనమని చెప్పరాదా అన్నాను. నీకు అలా వెళ్లాలనుంటే వెళ్ళమన్నారు. వచ్చేసాను.'

'ఇంత చిన్న కారణానికే వచ్చేసారా?' అడిగాడు కళ్యాణరావు ఆశ్చర్యంగా.

'కేవలం ఇదే కారణం అయితే వచ్చే వాణ్ణే కాదు. అసలు విసిగిపోయాను నేను. బి. ఎస్. సి. పూర్తయిన దగ్గరనుంచి చూస్తున్నాను. నేనేదో వూరికే ఇంట్లో కూర్చోవాలని అనుకొంటున్నానని, వుద్యోగ ప్రయత్నాలు సరిగ్గా చెయ్యటంలేదని ఆయన నమ్మకం. మాటీ పోటీ మాటలు అంటూనే వుంటారు.'

ఓసారి కళ్యాణరావు వంక, మాట్లాడటం మొదలుపెట్టాక, మొదటిసారిగా చూసి అన్నాడు కిరీటి.

'నాకు ఇంక ఆ ఇంట్లో వుండటం కంటె నరకం మరోటి లేదు. ఆ స్థితికి తీసుకువచ్చారు ఆయన. ఎక్కడయినా చిన్న వుద్యోగం దొరికినా చాలని చూస్తున్నాను. వచ్చాక వెళ్ళిపోదామనుకున్నాను. కాని ఇంతలో ఆయనే నాకు దారి చూపారు బయటికి పొమ్మని.'

'మద్రాస్ వెళ్ళి ఏం చేస్తారు?'

'వుద్యోగంకోసం వెదుకుతాను'


'దొరక్కపోతే?'

'నా బ్రతుకు నేను బ్రతకలేకపోను అంత పెద్ద మహానగరంలో.'

చిరునవ్వు నవ్వాడు కళ్యాణరావు.

'మా దగ్గర సామాను తీసుకు వెళ్ళటం లేదా?' అడిగాడు.

'లేదు.'






మూత్రము తరచుగా విసర్జిస్తున్నారా?
(Sal Sai Boo)

"యూరిటోన్ బిళ్ళలు" ప్రాచీనకాలం నుండి ప్రఖ్యాతిచెందిన యునాని వైద్యవిధానంలో అపూర్వమైన వనమూలికలు, ఓషధులతోను, కషాయములతోను శాస్త్రీయంగా తయారైన బిళ్ళలు— ఈ వ్యాధిని నిర్మూలించగలవు.

"యూరిటోన్" సాదువైనది. నిరాపాయమైనది. సులభంగా తీసికోవచ్చును. ప్రత్యేక ఆహారనియమాలు లేవు. సామాన్య ఆరోగ్యంకలవారుకూడా ఈ మందులో శక్తినిచ్చే గుణముకలదు గాన, వాడవచ్చును. వివరములకు వ్రాయండి. ఉచితంగా పంపెదము. ధర 40బిళ్ళలుగల సీసా రు.10 మాత్రమే. ప్యాకింగ్ అండ్ పోస్టేజిరు. 2 అదనం. ఒకేదఫా 2 లేక అంతకు మించిన సీసాలకు ఆర్డరుపంపువారికి పోస్టేజి ఉచితం.

BARRYS (HERBAL) LABORATORIES (A.P.)
G.P.O. BOX No. 107, Calcutta.

"ఓ"

'కట్టు బట్టలతో వెళ్ళిపోతున్నారా ఇలాగే.'

'అవును.'

'చూడండి. మీరు మరోలా అనుకోపోతే నేను చెప్తాను నాకు తోచింది. నే చెప్పేది వింటారా?'

'చెప్పండి' అన్నాడు కిరీటి.

'ఇప్పుడు మద్రాస్ వెళ్ళగానే ఎక్కడ వుంటారు? వుండేందుకు చోటు లేదు. నిలవ నీడ వుండదు మీకు మద్రాస్‌లో. మన వూరిలా చిన్నది కాదు. మన వూరికి ఇరవై రెట్లు పైనే వుంటుంది.'

'తెలుసు.'

'అంతే కాదు. మద్రాస్‌లో మోసం ఎక్కువ. మీలాంటివాళ్ళు నెగ్గుకు రాలేరు. మీ చదువుకు తగ్గ వుద్యోగం దొరకదు వెంటనే. అసలు దొరుకుతుందనే నమ్మకం పెట్టుకుని వెళితే చివరికి బాగా ఇబ్బంది పడతారు. నేనూ చిన్నప్పుడు మీలాగా పోట్లాడి ఇంట్లోంచి లేచి వచ్చినవాడినే.'

కళ్యాణరావు చెప్పటం ఆపి ఓసారి కిరీటి మొహం వంక చూసి మళ్ళీ చెప్ప సాగాడు.

'అవును చాలా అవస్థలు పడ్డాను. చివరికి రాళ్ళు కూడా మోసాను. పట్టుదలతో ఇంటికి తిరిగి వెళ్ళ బుద్ధికాలేదు మళ్ళీ.'

'చిన్న వుద్యోగం దొరక్కపోదు.'

కిరీటి మాటల్లో నమ్మకం ఏ మాత్రం లేదని గ్రహించాడు కళ్యాణరావు.

'మీకు తెలియదు. ఇంట్లోనే మరికొన్ని రోజులుంటే బాగుంటుంది. ఎంత చిన్న వుద్యోగమయినా సరే. వుద్యోగం అంటూ ఒకటి వచ్చేదాకా ఆగండి నా మాట విని. తర్వాత హాయిగా వెళ్ళొచ్చు గాని. నా మాటలు లక్ష్యపెట్టక వెళ్ళిపోయారంటే, వుద్యోగం దొరకకపోగా, చాలా సంవత్సరాలు మీరు చేయకూడని చిన్న చిన్న పనులు చేస్తూ బ్రతకాల్సొస్తుంది.'

కొద్దిగా ఆలోచనలో పడ్డట్టుగా కని పించాడు కిరీటి.

'టిక్కెట్టు కొన్నారా?' అడిగాడు కళ్యాణరావు కిరీటిని.

'కొన్నాను.'

కళ్యాణరావు కిరీటి ఎడంచేతి మణి కట్టు మీద వున్న తెల్లటి చార వంక చూసాడు.

చేతిగడియారం ధరించటంవల్ల ఏర్పడిన చార అది. రిస్ట్‌వాచ్ బెల్ట్ లేదు. రిస్ట్ వాచ్ లేదు ఇప్పుడు. బోసిగా వుంది ఆ చోటు.

'డబ్బెక్కడిది?'

మాట్లాడలేదు కిరీటి.

'రిస్ట్‌వాచ్ ద్వారా వచ్చింది కదూ?'

సిగ్గుపడి తలవంచుకున్నాడు కిరీటి. కళ్యాణరావు తనంటే పడే తాపత్రయం చూసి కళ్యాణరావుని తన స్నేహితుడిగా, ఆప్తుడిగా గుర్తించాడు. అలాంటి భావం ఏర్పడిపోయింది మనసులో తనకు తెలియకుండానే.

ఆప్తులముందే మనిషి ఎక్కువగా సిగ్గు పడతాడు, తన చిన్నతనపు చేష్టలకి. అదే బయటవాళ్ళడిగితే నిర్భయంగా చెప్పేసేవాడు.

'తాకట్టు పెట్టారా, అమ్మేసారా?' అడిగాడు కళ్యాణరావు.

'తాకట్టు పెట్టాను.'

'కొంతదాకా బ్రతికించారు. టిక్కెట్ కేన్సిల్ చేసేద్దాం. తాకట్టు విడిపించండి. తక్కువపడ్డ డబ్బు నేనిస్తాను. తర్వాత ఇవ్వండి.'

'లేదు. నేను వెళ్ళాలి.'

బింకంగా అన్నాడు కిరీటి. కాని మనసులో పదినిముషాలక్రితంవున్న పట్టుదల, తప్పకుండా వెళ్ళాలనే ఆలోచన ఇప్పుడు లేవు. కళ్యాణరావు మాటలు, హితబోధ మందులా పనిచేసాయి.

'వెళ్ళాలంటే అలాగే తప్పకుండా వెళ్ళండి కాని ఇవాళకాదు. రేపు రేపు ఇదే బండికి వెళుదురుగాని అంతదాకా మా ఇంట్లో వుండండి.'

'దేనికి రేపటిదాకా ఆగడం?' అడిగాడు కిరీటి విచిత్రంగా.

'ఎందుకంటే, రేపేపాటికి మీ నాన్నగారి మీదవున్న కోపం అంతా ఎగిరిపోతుంది కాబట్టి. కోపం తగ్గితే, ఆలోచించే శక్తి పెరుగుతుంది. అప్పుడు ఇలా ఇల్లు విడిచి వెళ్ళటం ఎంత అసహజమో, మూర్ఖత్వమో మీరే తెలుసుకోగలరు కాబట్టి.'

చిన్నగా నవ్వాడు కళ్యాణరావు కిరీటి

ముఖంలోకి చూస్తే

'అవునా?' అడిగాడు.

'మా నాన్నకి నేనంటే బాగా లోకువగా వుంది.' వూరికే సంపాదించకుండా ఇంట్లో కూర్చుంటున్నానని అలుసుగా వుంది.'

'ఆయన తప్పలేదు అందులో. మీ అక్కయ్యకి పెళ్ళి చెయ్యాలా? చెల్లెళ్ళిద్దరినీ చదివించాలా? తమ్ముడిని అభివృద్ధిలోకి తీసుకురావాలా? కుటుంబాన్ని పోషించాలా? ఇదంతా ఆయన ఒక్కడివల్లే అవుతుందా? కాదు. మీ సహాయం కోరటంలో తప్పలేదు. కొడుకుమీద కాకపోతే మీరెవరిమీద ఆశలు పెట్టుకుంటారు చెప్పండి?'

కిరీటి మౌనంగా వుండిపోయాడు.

'అదృష్టం. రైలు ఇంకా రాలేదు. రైళ్ళు ఆలస్యంగా నడవటంవల్ల అప్పుడప్పుడు ఇలా మేలుకూడా జరుగుతూంటుంది. సరిగావస్తే ఈపాటికి నా మాటలు వినకుండా మద్రాస్‌వేపు వెళ్తూండేవారు.

'అయితే టిక్కెట్ కాన్సిల్ చేసుకోక తప్పదా?'

తనకి ఏ మాత్రం ఇష్టంలేదనే భావం వెల్లడయ్యేటట్లుగా అడిగాడు కిరీటి కళ్యాణరావుని.

తప్పదు సార్. ఇంకో అరగంటలో నా డ్యూటీ అయిపోతుంది. మిగిలిన పుస్తకాలు అప్పచెప్పివస్తాను. ఈలోగా మీరు టిక్కెట్ కాన్సిల్ చేయించి, బయటవున్న హిగ్గిన్ బాథమ్స్‌దగ్గర విడురు చూస్తూండండి.'

'అలాగే.'

'త్వరగా వెళ్ళండి రైలు వచ్చే లోపుగానే.'

గబగబా ప్లాట్‌ఫారంలోంచి బయటకి వెళుతున్న కిరీటివంక చూసి చిన్నగా నిట్టూర్చాడు కళ్యాణరావు.

వెంటనే బండిని తీసుకుంటూ ముందుకు కదిలాడు. మద్రాస్ మెయిల్ వచ్చేసింది.

కళ్యాణరావు పుస్తకాలు అమ్ముతున్నా కూడా ఓ కన్ను రైల్లో ఎక్కే ప్రయాణికులమీద వేసి వుంచాడు, మళ్ళీ మనసు మార్చుకుని కిరీటి రైలు ఎక్కుతాడేమోననే భయంతో.

అరగంట తర్వాత బయటవున్న హిగ్గిన్ బాథమ్స్‌దగ్గరకి వెళ్ళాడు కళ్యాణరావు.

కిరీటి ఏదో పుస్తకం కొని చదువుతున్నాడు.

'పదండి' అన్నాడు కళ్యాణరావు కిరీటి భుజంతట్టి.

ఇద్దరూ రోడ్డువైపు నడిచారు.

కళ్యాణరావు రిస్ట్‌వాచ్‌ని విడిపించాడు తాకట్టులోంచి, తన డబ్బుకూడా కొంత కలిపి.

కిరీటి కోరికమీద, కిరీటి ఇంటికి వెళ్ళి, అతన్ని ఎలాంటి పరిస్థితులలోంచి తీసుకు వచ్చిందీ వివరించి, ఇంకెప్పుడూ కొడుకుని అనవసరంగా బాధపెట్టవద్దనీ, ఉద్యోగం వచ్చినప్పుడే వస్తుందనీ చెప్పాడు కిరీటి తండ్రికి.

మొదట ఎగిరిపడ్డా, తర్వాత శాంతపడిపోయాడు ఆ ముసలాయన. తన తప్పు కొద్దిగా తెలుసుకున్నాడు.

ఇకనుంచి జాగ్రత్తగా వుంటానని మాటిచ్చాడు కళ్యాణరావుకి.

ఈ సంగతి బయట ఎక్కడా పొక్కనివ్వద్దనీ, అందరికీ తెలిసిపోతే అసహ్యంగా వుంటుందనీ కోరాడు కిరీటి తండ్రి. కళ్యాణరావు వాచీ విడిపించడానికి పెట్టుబడి పెట్టిన డబ్బు అంతా ఇచ్చేశాడు కళ్యాణరావుకి.

కళ్యాణరావుని మెచ్చుకున్నాడు బాగా తనకీ, కిరీటికి చేసిన సహాయానికి. ఏదయినా తననుండి సహాయం కావాల్సి వస్తే తప్పకుండా అడగమని చెప్పాడు.

కళ్యాణరావు ఆయన ఇచ్చిన కాఫీ తాగి బయటపడ్డాడు తృప్తితోనిండిన మనసుతో.


నాలుగయిదు నెలల తర్వాత కళ్యాణరావుకి చెప్పాడు, వాళ్ళ ఇంటివాళ్ళబ్బాయి, కిరీటికి ఏదో ఉద్యోగం మద్రాస్‌లో వచ్చిందని, రెండు రోజుల క్రితం మద్రాస్ వెళ్ళాడని.

చాలా సంతోషపడ్డాడు కళ్యాణరావు.


* * *

దాదాపు సంవత్సరం దాటిన తర్వాత ఓ రోజు కళ్యాణరావు మామూలుగా తన హిగ్గిన్‌బాథమ్స్ తోపుడుబండిని తోసుకు వెళ్తున్నాడు ప్లాట్‌ఫారం మీద ఆగి వున్న మద్రాస్ మెయిల్ ముందు.

ఓ ఫస్ట్‌క్లాస్ కంపార్ట్‌మెంట్ ముందు గుమిగూడి వున్నారు నలుగురయిదుగురు,



# దీపాన్ని గురించి ★ ధర్మపథం ★



బులుసు వెంకటరమణయ్య

అజ్ఞానంవల్ల అయోమయంగా ఉన్న విషయాలు జ్ఞానం మూలంగా సుస్పష్టంగా తెలుస్తాయి. అంటే జ్ఞానం జ్యోతివలెనే వెలుగు నిస్తుంది. అందువల్లనే అజ్ఞానాన్ని అంధకారంతోనూ; జ్ఞానాన్ని జ్యోతితోనూ పోలుస్తారు.

మన హృదయాల్లో చీకటి (అజ్ఞానం) నశించడానికి జ్ఞానం మాదిరిని మన యిండ్లలో చీకటి నశించడానికి—వెలుగు—జ్యోతి-దీపం అవసరం. గృహంలో నిత్యంగా వెలుగు ఉండాలని, చీకటి వుండరాదని మన పెద్దలు అంటారు. ఆరోగ్యదృష్ట్యా కూడా ఇది అవసరమే!

పగటిపూట సూర్యుడు ఉంటాడు కాబట్టి వెలుగునకు మరొక ఉపకరణం అక్కరలేకపోయేది. గృహ నిర్మాణం తదనుకూలంగానే జరిగేది. సాయంకాలం అయిన వెంటనే చీకటి ఇంట్లో ప్రవేశించకుండా దీపాన్ని వెలిగించాలి. అది సూర్యోదయం అయేవరకూ ఉండాలి. అలా వుండే ఇంటిలో దారిద్ర్యం ఉండదనీ, దీపాల మూలంగా గృహం కళకళ లాడుతూ ఉంటుందనీ పెద్దల నానుడి.

'రవే రస్తం సమారభ్య
యావత్సూర్యోదయో భవేత్,
యస్య తిష్ఠేత్ గృహే దీపః
తస్య నాస్తి దరిద్రతా.'

సూర్యుడు అస్తమించినది మొదలుకొని, మర్నాడు తిరిగి సూర్యుడుదయించేవరకూ ఎవని యింట్లో దీపం ఉంటుందో, వారికి దరిద్రత ఉండదు— అని దీని అభిప్రాయం.

దీపం పెట్టడంలో కూడా ఒక నియమం ఉంది.

'ఆయుర్దః ప్రాఙ్ముఖో దీపః
ధనదః స్యాదుదఙ్ముఖః
ప్రత్యఙ్ముఖో దుఃఖదోఽసౌ
హానిదో దక్షిణాముఖః.'

తూర్పు దిక్కున దీపం ఉండినట్లయితే ఆయువు వృద్ధి అవుతుంది. ఉత్తరంగా ఉంటే ధనం లభిస్తుంది. పడమటిదిక్కున ఉంటే దుఃఖం కలుగుతుంది. దక్షిణ దిక్కున అయితే హాని కలుగుతుంది. దీన్ని అనుసరించే ఏ కార్యానికయినా కూర్చుండేటప్పుడు తూర్పుముఖంగా గాని, ఉత్తర ముఖంగా గాని కూర్చోవాలనే నియమం ఏర్పడి ఉండవచ్చు.

చిన్న ఇళ్ళు ఉన్నవారూ, ఒక్క దీపంతోనే కాలం గడుపుకొనేవాళ్లూ ఈ రీతిగా దీపం పెట్టడం ఉన్నది.

అన్ని దిక్కులా దీపాలు పెట్టేవాళ్ళకు ఈ నియమం అక్కరలేదు. అన్ని దిక్కులా దీపాలుండడం శుభప్రదమేకదా!

రాత్రి సమయంలో ఇంటిలో చీకటి లేకుండా ఉండడమే ముఖ్యంగా కావలసినది.

దీపావళికి గృహంలో వరుసమాలగా దీపాలను పెడుతూ ఉంటారు. అది శుభకరమైనదే కదా! ●

---

చేతిలో పూలదండంతో.

సినిమా ఏక్టర్ అయివుండవచ్చుని కుతూహలంగా చూసాడు కళ్యాణరావు.

హుందాగా, సూటులోవున్న అతను ఆ గుంపు మధ్య వున్నాడు. అంతా అతని మెడలో దండలు వేసారు, చప్పట్ల మధ్య.

గుర్తుపట్టాడు కళ్యాణరావు అత

"ఓ"

నెవరో. తనూ వుత్సాహంగా చప్పట్లు కొట్టాడు, వాళ్ళ ప్రక్కన నిలబడి.

అతను అందరితో కరచాలనం చేసి మాట్లాడుతున్నాడు వుత్సాహంగా. అతని ప్రక్కనే మెడలో—కొన్ని పూలదండలతో మెరిసిపోయిన కిరీటిని గుర్తించాడు కళ్యాణరావు.

'ఎవరు ఆయన?'

తన కుతూహలం దాచుకోలేక అడిగేసాడు కళ్యాణరావు ఆ గుంపులో ఒకతన్ని.

'ఆయన పేరు...'

'తెలుసు. దేనికి పూలమాలలు వేస్తున్నారు తండ్రీ కొడుకులు ఇద్దరికీ?' అడిగాడు.

'నీకూ నాకూ వస్తారా? అబ్బ...!'

'సినిమా ఏక్టరా అతను?'

'కాదు. కలెక్టర్.'

'కలెక్టరా?'

'అవును. కలెక్టర్. ఆర్డర్సు వచ్చాయి అనుకొంటాను. మన జిల్లావాడు కాబట్టి అంతా గౌరవిస్తున్నారు. ఇప్పుడయినా తిరిగి రావచ్చు మన జిల్లాకే.'

కళ్యాణరావు కళ్ళు మిలమిల మెరిసాయి ఆనందంతో. వుత్సాహంతో తనే కలెక్టర్ అయినంతగా సంతోషపడ్డాడు.

పుస్తకాల బండిని కొద్దిగా దూరంగా జరిపి, ఆ గుంపులోంచి దూసుకుని లోపలికి వెళ్ళి ఆగాడు.

'కిరీటీ! కలెక్టరయ్యావని విన్నాను ఇప్పుడే. చాలా సంతోషం.'

'ఎవరు నువ్వు' అన్నట్టుగా చూసాయి కిరీటి కళ్ళు.

కలెక్టర్ని పేరుపెట్టి సంభోదించేంత ధైర్యంగల ఇతనెవరా అన్నట్టుగా చూసాయి మరికొన్ని కళ్ళు.

'నేను కళ్యాణరావుని.'

కొద్దిగా భృకుటి ముడిపడింది కిరీటికి.

'మీ సందులోనే అద్దెకు వుంటున్నాను నేను. మర్చిపోయారా?'

'నో!'

కిరీటి అందుకోలేదు కళ్యాణరావు చాపిన చెయ్యిని మరో పెద్దమనిషి చెయ్యిని అందుకుని, కరచాలనం చేసి నవ్వుతూ మాట్లాడుతున్నాడు అతనితో, కళ్యాణరావు తన ప్రక్కనే వున్నాడన్న సంగతి గ్రహించనట్లుగా.

గుంపులోంచి బయటపడ్డాడు కళ్ళలో నీళ్ళు సుళ్ళు తిరుగుతూండగా. పాపం మనిషిలో 'కృతఘ్నత' అనే చెడ్డని కూడా దేముడు సృష్టించాడన్న సంగతి తెలియదు అందుకే కళ్ళలో నీళ్ళు పాపం కళ్యాణరావుకి. ●